తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
22 మార్చి 2026
పేజీలు : 8
Follow :

## ఘనంగా రంజాన్ వేడుకలు

# సమాజంలో సఖ్యత ఐక్యత మరింత బలపడాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం మనకు సహనం, దానం, సోదరభావం వంటి గొప్ప విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో 6 కౌన్సిలర్ సీట్లను మైనార్టీలకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజం లో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం నెలకొనాలని ప్రార్థిస్తూ, ఈ పర్వదినం అందరికీ మంచి ఆరోగ్యం, అభివృద్ధి తీసుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.







# మడుగులపల్లి ఫోరం పీఠం ఎవరికి?

### సామాజిక న్యాయమా రాజకీయ ఆధిపత్యమా?

- ముగ్గురు హేమాహేమిల నియోజకవర్గాల కలయిక
- అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు!
- బీసీ బిడ్డకే పట్టం కట్టాలి
- మండల హెడ్ క్వార్టర్ లో ఉండేవారికే ప్రాధాన్యత ఇవ్వాలి!




**మడుగులపల్లి, మార్చి 21 (జనంసాక్షి):**
మడుగులపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష ఎన్నికలు ఇప్పుడు కేవలం ఒక పదవి కోసం సాగే పోరులా కాకుండా, ప్రతిష్ఠాత్మక ఆత్మగౌరవ పోరాటంగా మారాయి. ఈ మండలం భౌగోళికంగా ముగ్గురు కీలక నేతల నియోజకవర్గాల కలయికతో ఉండటమే ఈ రాజకీయ రసవత్తర పోరుకు ప్రధాన కారణం. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ), యువ నేత కుందూరు జైవీర్ రెడ్డి (నాగార్జునసాగర్), మరియు బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల గ్రామ పంచాయతీలు ఈ మండలంలో ఉండటంతో, అధ్యక్ష పీఠంపై ఆధిపత్యం చెలాయించేందుకు తెరవెనుక పావులు కదులుతున్నాయి.

**స్థానికత వర్సెస్ ఆధిపత్యం**
మండల కేంద్రమైన మడుగులపల్లి నల్గొండ నియోజకవర్గ పరిధిలో ఉన్నప్పటికీ, ఇతర నియోజకవర్గాల నేతలు ఇక్కడ పాగా వేయాలని చూడటంపై స్థానిక సర్పంచుల్లో అసహనం కట్టలు తెంచుకుంటోంది. ఒక సామాన్య బీసీ బిడ్డగా, అందరి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, మండల హెడ్ క్వార్టర్ లోనే నివాసం ఉంటూ 24 గంటలూ అందుబాటులో ఉండే సర్పంచ్‌కు ఫోరం అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తేనే మండల అభివృద్ధి సాధ్యమని సర్పంచులు కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నారు.

**పదవి అలంకారం కాదు అదొక బాధ్యత**
పదవి రాగానే ఎక్కడో దూరంగా ఉండి ఫోన్లకు దొరకని నాయకులు మనకు అవసరమా? అని సర్పంచులు నిలదీస్తున్నారు.

మిగతా5లో



## ప్రభుత్వ వైద్యశాలలో కవలలు జననం

**చిలుకూరు,మార్చి 21(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో శనివారం ఓ మహిళ కవలలకు జన్మనిచ్చింది. జానకినగర్ గ్రామానికి చెందిన బానోతు విజయ నిండు గర్భిణీ కావడంతో పురిటి నొప్పులు రాగా భర్త వెంకన్న మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు, సిబ్బంది హుటాహుటిన స్పందించి సురక్షితంగా కాన్పు చేశారు. కవలలు జన్మించడంతోపాటు శిశువులు, తల్లి క్షేమంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు.

## పెన్ పహాడ్ మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ముస్లింల సామూహిక ప్రార్థనలు



**పెన్ పహాడ్, మార్చి 21 (జనంసాక్షి ) :**
మండల కేంద్రం లోని ఈద్గా వద్ద శనివారం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలకు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హాఫీస్ సాబ్ షహదాత్ హుస్సేన్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు జరిగాయి, ఈ సందర్భంగా ఆయన ఖురాన్ పఠించి భక్తి భావాన్ని చాటారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కస్తాల గోపి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మజీద్ కమిటీ సభ్యులు భక్తుల కోసం అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.








## సూర్యాపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**తుంగతుర్తి మార్చి 21 (జనంసాక్షి)**

మండల వ్యాప్తంగా ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్ - ఉల్-ఫితర్ (రంజాన్) పర్వదిన వేడుకలను శనివారం ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ సందర్భంగా ముస్లిం లందరూ స్థానిక ఈద్గాలో ఉదయమే సామూహిక ప్రార్థనలు చేశారు, నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలు నేడు పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మత గురువు మౌలానా అబ్దుల్ ఆహాద్ మాట్లాడుతూ క్రమశిక్షణ, దైవచింతన, దానగుణంతోపాటు ఇతరుల పట్ల ప్రేమ దయ జాలి చూపించే దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు, కులమత బేధాలు లేకుండా అందరం ఐక్యంగా ఉంటూ సోదర భావంతో ముందుకెళ్లాలని కోరారు, ఈ సందర్భంగా లోక కళ్యాణం కోసం శాంతి సౌభాగ్యాల కోసం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక దువా చేశారు, ఖురాన్ పఠనం గావించి నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈద్గాలో ముస్లింల ప్రార్థనలతో సందడిగా మారింది, ఈ కార్యక్రమంలో మజీద్ నూర్ కమిటీ అధ్యక్షులు ఎండి జాన్, ఉపాధ్యక్షులు ఎస్కే లాల్, మైనారిటీ యూత్ కమిటీ అధ్యక్షులు ఎస్కే నజీర్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్, కార్యదర్శి ఎస్కె కరీం, సభ్యులు నజీర్ , శాలం, సిద్ధిక్, సమీర్, మహబూబ్ అలీ, ఫజిలుద్దీన్, వహీద్, అఫ్జల్, ఎస్కే జానీ మియా, అలీ సాబ్, ఉస్మాన్, అక్రమ్, షరీఫ్, హఫీజ్, అన్వర్, మీరా సాబ్, తదితరులు పాల్గొన్నారు.







కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని ఈద్గాలో శనివారం భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. రంజాన్ ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు రంజాన్ పండుగ ప్రజల మధ్య ఐక్యత, క్రమశిక్షణ, సామరస్యాన్ని పెంపొందిస్తుందని రంజాన్ ఉపవాసాల వల్ల జీర్ణశక్తి, ఆరోగ్యపరంగా మేలు జరుగుతుందని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# ఈద్గా వద్ద పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అధికారులు

**భువనగిరి టౌన్, మార్చి 21 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా సమీపంలోని ఈద్గా ప్రాంగణంలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై నమాజ్ నిర్వహించి, సృష్టికర్త అల్లాను ప్రార్థిస్తూ పట్టణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ రవి కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, ఎంఆర్ఓ జగన్, మున్సిపల్ కమిషనర్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎంఏ రహీం, వార్డ్ కౌన్సిలర్ ఎండీ లాయిక్ అహ్మద్, షఫీక్ అహ్మద్, జహంగీర్, మజర్, బురహాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మైనారిటీ నాయకులు ఎండీ ఇల్యాస్, ఎండీ మజర్, ఎండీ షరీఫ్, ఎండీ జకీర్ సహా పలువురు ప్రముఖులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.



# శ్రీ రామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సంస్థ పురస్కారాల అందజేత : సంస్థ చైర్మన్ చిమట సైదులు

**హుజూర్ నగర్ రూరల్, మార్చి 21(జనంసాక్షి):**

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ రామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉగాది పురస్కారాలను సంస్థ ఘనంగా ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఉగాది పురస్కారాలకు ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలను ఎంపిక చేశారు. రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న ముత్తవరపు స్నేహలత, కు వ్యవసాయశాఖ నుంచి ధరావత్ అన్నపూర్ణ కు ఉగాది పురస్కారాలు, మెమొంటో లతో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అనంతరం సంస్థ చైర్మన్ చిమట సైదులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వ అధికారులు ఎంతో పని ఒత్తిడికి గురవుతూ ప్రజలకు మంచి సేవలు అందించిన మహిళలను గుర్తించి స్వచ్ఛంద సంస్థ ఇలా పురస్కారాలకు ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కళాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నాంపల్లి మండల కేంద్రంలో భాగ్యనగర్ ఖాదీ సమితి భవనం పునఃప్రారంభం

**నాంపల్లి,మార్చి 21(జనంసాక్షి)**

నాంపల్లి మండల కేంద్రములో 1996 లో. అప్పటి సర్పంచ్ కోట నర్సింహ ఆధ్వర్యంలో భాగ్యనగర్ ఖాదీ సమితి భవనం నిర్మాణ పనులు ప్రారంభించారు అప్పట్లో భవన నిర్మాణ పనులు ముమ్మరంగా జరిగినవి. తరువాత కొన్ని అనివార్య కారణాల వలన భవన నిర్మాణ పనులు ఆగిపోయి కొన్ని సంవత్సరాలుగా ఉపయోగంలో లేకుండా పోయింది మళ్ళీ ఇన్ని సంవత్సరాల తరవాత పద్మశాలిల మొగ్గాలు జియో టాక్ ఉన్నవాళ్ళు ముందుకు వచ్చి అట్టి బిల్డింగ్ కు మరమ్మతులు చేసి శనివారం పునః ప్రారంభం చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి గుర్రం శ్రీరాములు,పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట రఘునందన్,పిల్లలమర్రి రంగయ్య,గుర్రం భరతయ్య, వెంకటేశ్వర్లు,సంగేపు గణేష్, లక్ష్మణ్,రుద్ర వెంకటేశ్వర్లు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాపురం కోదండ రామస్వామి ఆలయంలో ఘనంగా విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం



**నేరేడుచర్ల (జనంసాక్షి) :**

మున్సిపాల్టీ పరిధిలో రామాపురంలో కోదండరామస్వామి విగ్రహ మహోత్సవం సందర్భంగా శ్రీ నాగేంద్ర స్వామి,శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ విగ్నేశ్వర స్వామి,శ్రీ దక్షయానమూర్తి, శ్రీ దత్తాత్రేయ స్వామి,నందీశ్వర శివలింగ స్వామి, ప్రతిష్టాపనా కార్యక్రమం, అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజా కార్యక్రమం. అనంతరం విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం,ప్రధాన జమాది హోమాలు, విగ్రహాలకు భక్తులు పంచామృతాలతో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. ఊరిలో పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఆధ్యాత్మికత కళకళలాడింది, విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమనికి ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఊరంతా అలంకరణతో తీర్చిదిద్దగా భక్తులు రాకపోకతో గ్రామంలో సందడిగా మారింది. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# 30న ఇందిరా పార్క్ వద్ద దీక్షకు తరలిరావాలి

**కోదాడ, మార్చి 21 (జనంసాక్షి):**

మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో శనివారం కోదాడలో దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షుడు చింతా బాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాణాల అబ్రహం, కనుక జానయ్య, దుబ్బ రమేష్, కలకొండ ఆదినారాయణ, గంధం యాదగిరి, కందుకూరి నాగేశ్వరరావు,బొల్లెపోగు స్వామి, బల్గురి హుస్సేన్, పిడమర్తి బాబురావు,కాశీ, ప్రసాదు, ఉప్పల వినోద్, రాజేష్,యువసేన నాయకులు చింతా వినయ్ తదితరులు పాల్గొన్నారు.





## ఈ నెల 23న టేకులపల్లి మండలంలో

# సంత వేలం పాట

**టేకులపల్లి, మార్చి 21(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని టేకులపల్లి,గోల్యతండా గ్రామ పంచాయతీల పరిధిలో ఈ నెల 23న బహిరంగ సంత వేలంపాటను నిర్వహించబడుతుందని టేకులపల్లి, గోల్యా తండా గ్రామపంచాయతీ సర్పంచులు బోడ బాలు నాయక్, లాకావత్ నాక నాయక్ లు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. సంత వేలం పాటకు ఆసక్తి గల వేలం దారులు హాజరు కాగలరని కోరారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఈ క్రింది వివరాలను గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

**వేలం తేదీ:**
23/03/2026 న ఉదయం 10 గంటలకు ప్రారంభ మవుతుందని,? ముందస్తు డిపాజిట్: రు.50,000/- (యాభై వేల రూపాయలు)

**నిబంధన:**
వేలంలో పాల్గొనేవారు తప్పనిసరిగా పైన తెలిపిన డిపాజిట్ మొత్తాన్ని నిబంధనల ప్రకారం జమ చేయాల్సి ఉంటుంది.? ఆసక్తి గలవారు నిర్ణీత సమయంలోగా డిపాజిట్ చెల్లించి, వేలం పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.



పవిత్ర రంజాన్ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లింలు ఈద్ నమాజు ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ముస్లిం లు శనివారం రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) సందర్భంగా ఈద్గా వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలు ముగిసిన అనంతరం తిరుమలగిరి సాగర్ ఎస్ఐ వీరశేఖర్ ఈద్గా వద్ద ముస్లింలందరికీ హృదయపూర్వకంగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.

## మేళ్లచెరువు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా వరగాని నాగరాజు

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మేళ్లచెరువు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా వరగాని నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు హుజూర్నగర్ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల సమన్వయ కమిటీ తెలిపింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తూములూరి ఆదిత్య ఎన్నిక చేసినట్లు కమిటీ తెలిపింది శుక్రవారం రాత్రి ఆ కమిటీ ఆధ్వర్యంలో మేళ్లచెరువులో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధితోపాటు, పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు గెల్లి రవి, దాసా నాగేశ్వరరావు, ఓరుగంటి నాగేశ్వరరావు, బచ్చు రామారావు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## మార్చి 30న ఇందిరా పార్కు వద్ద ' దళిత పోరు గర్జన' గూడెపూరి ఉపేందర్

**పెన్ పహాడ్, మార్చి 21(జనంసాక్షి) :**
ఎస్సీ వర్గీకరణ సాధన, మాదిగ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మార్చి 30న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే 'మహా నిరాహార దీక్ష' పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాలు మేరకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపూరి ఉపేందర్ మాట్లాడుతూ, మాదిగ బిడ్డల ఆత్మగౌరవం, ఆర్థిక విముక్తి కోసం ఈ దీక్షను చేపడుతున్నట్లు తెలిపారు.అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ?12 లక్షల ఆర్థిక సాయం, ఎస్సీ కార్పొరేషన్‌కు ?15,000 కోట్ల నిధుల కేటాయింపు, 25% ఉచిత విద్య, భూ హక్కుల కల్పన వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం ఆగదని, ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు వేలాదిగా తరలివచ్చి ఈ దీక్షను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్, కనుక జానయ్య, దుబ్బ రమేష్, కత్తి రవీందర్, చింత సైదులు, బో లికొండ శ్రీను, చిన్నపంగి నాగరాజు, మచ్చ నాగరాజు, గద్దల నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మన్నన పొందేవిధంగా మా పాలన

- మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు
- మున్సిపాలిటీలోని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలి
- నర్సరీ, డంప్ యార్డ్, పార్కులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**చండూరు, మార్చి 21 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్ ఇటీవల పూర్తయినది. రోడ్డుకి ఇరువైపుల షాప్ ల వెంట మెట్లను మరియు ర్యాంపులను నిర్మించు కోకుండా మట్టిని పోసు కొన్నారు. ఇట్టి మట్టిని తొలగించి మెట్లను, రాంపులను ఒక ఫీట్ లోపు వచ్చే విధంగా కట్టుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ,కౌన్సిలర్ లు ప్రతి షాప్ తిరిగి షాపు యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుతూ, సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రజల వద్దకే వెళ్లి, పరిసరాలను ఎవరికివారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. షాప్ ల వద్ద అందరూ డస్ట్ బిన్నులను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను డస్ట్ బిన్నులలో మాత్రమే వేసి మున్సిపాలిటీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వేయవలెనని కోరారు. ప్రతి షాప్ ముందు యజమానులు ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా నంది హోమ్స్ లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. వర్షాకాలంలో మున్సిపాలిటీ ప్రజలకు మొక్కల్ని ఇచ్చి, పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. డంప్ యార్డును మరియు అంబేద్కర్ పార్క్,నేతాజీ పార్కులను సందర్శించి, మునుగోడు రోడ్ లో ఉన్న నేతాజీ పార్క్ ను మున్సిపాలిటీ ప్రజలు వాకింగ్ చేయడానికి ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతరాజు దశరథ,కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కల్లెట్ల మారయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, సరికొండ వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# కొండమల్లేపల్లిలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

## జమియతే ఉలేమా హింద్ మండల అధ్యక్షులు ఎండి నజీర్ మౌలాన ఖాస్మి

**కొండమల్లేపల్లి, మార్చి 21 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణంతోపాటు గుమ్మడవల్లి, పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు శనివారం రంజాన్ వేడుకలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు సాగిన పవిత్ర రంజాన్ మాసం తర్వాత శు క్రవారం సాయంత్రం నెలవంక కనిపించింది. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి, సువాసనలతో ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో చిన్నారులు, యువకులు, వృద్దులు వందాలాదిగా ఈద్గాకు తరలివచ్చి ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు ఈ సందర్బంగా ముస్లింల మత గురువు జమియతే ఉలేమా హింద్ మండల అధ్యక్షులు ముహమ్మద్ నజీర్ మౌలానా ఖాస్మి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ విశిష్టతను తెలియజేయడంతో పాటు ప్రతి ఒక్కరూ సేవ, సహాయం, ధాతృత్వం, ధార్మిక చింతన కలిగి ఉండాలని ఉపదేశం ఇచ్చారు. రంజాన్ ప్రజల మధ్య ఐక్యత, క్రమశిక్షణ, సామరస్యాన్ని పెంపొందిస్తుందని ఉపవాసాల వల్ల జీర్ణశక్తి, ఆరోగ్యపరంగా మేలు జరుగుతుందని తెలిపారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగిందని తెలిపారు. పవిత్ర రంజాన్ ప్రార్థనలతో అల్లాహ్ దీవెనలు పొందాలని వారి ప్రసంగంలో తెలిపారు. రంజాన్ మాసం క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, ఆధ్యాత్మికతను పెంపొందిస్తుంద న్నారు. ముహమ్మద్ ప్రవక్త గారు సూచించిన విధంగా సర్వ మానవులు సాధారణ జీవితం గడపాల న్నారు. ముహమ్మద్ ప్రవక్త గారు సకలచరాచర జీవులపై ఎంతో దయతో ప్రేమతో చూసేవారని తెలివైన మానవులు కూడా ప్రతి క్షణం మానవ జన్మను ఎంతో అదృష్టంగా భావిస్తూ గడపాలన్నారు. పవిత్ర రంజాన్ విశిష్టతను తెలియ జేయడంతో పాటు ప్రతి ఒక్కరూ సేవ, సహాయం,





ధాతృత్వం, ధార్మిక చింతన కలిగి ఉండాలని ఉపదేశం ఇచ్చారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగిందని చెప్పారు. పవిత్ర రంజాన్ ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని వారి ప్రసంగంలో తెలిపారు. రంజాన్ మాసం క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందన్నారు సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి రంజాన్ దాతృత్వం, సోదరభావం, దయ, ప్రేమ, శాంతికి ప్రతీకని తెలిపారు. ముహమ్మద్ ప్రవక్త గారు సూచించిన విధంగా సర్వ మానవులు సాధారణ జీవితం గడపాలన్నారు. ముహమ్మద్ ప్రవక్త గారు సకలచరాచర జీవులపై ఎంతో దయ, కరుణ, ప్రేమతో చూసేవారని తెలివైన మానవులు కూడా ప్రతి క్షణం మానవ జన్మను ఎంతో అదృష్టంగా భావిస్తూ గడపాలన్నారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గాలో ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలలో పట్టణ ముస్లిం సోదరుల తోపాటు పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## వేద మంత్రాల సాక్షిగా శ్రీదేవీ భూదేవీ సమేత స్వామివారి కళ్యాణోత్సవం

### పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు.. ఘనంగా అన్నదాన కార్యక్రమం



**గుర్రంపోడు, మార్చి 21 (జనంసాక్షి)**

గుర్రంపోడు మండల కేంద్రంలోని శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మెన్ జాల పెద్ద సత్తయ్య ఆధ్వర్యంలో శనివారం స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. టిటిడి దేవస్థాన వేదాగమ పండితులు వేదాక్షర సరస్వతి, వేదాగమ సార్వభౌమ బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షితా వధాని, ఆలయ అర్చకులు వట్టికోట శ్రీనివాస శర్మ, మోపూరి కిరణ్ కుమారా చార్యుల ఆధ్వర్యంలో మేళతాళాలు, భాజా భజం త్రీల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణోత్సవా నికి మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనం తరం గ్రామ పుర వీధుల్లో స్వామివారి రథోత్సవము నిర్వ హించారు. జాల పెద్ద సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నాటక ప్రదర్శన కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు గాలి రవికుమార్ గౌడ్, గాలి సరిత, సర్పంచ్ జాల యాదయ్య,వైస్ చైర్మెన్ వెలుగు భిక్షం, ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, కమిటీ సభ్యులు పోలేపల్లి భద్రయ్య, రావుల సైదులు గౌడ్, మేడి వెంకన్న,మోపూరి ఆచారి, తడకమళ్ల అంజయ్య, గంగసాని యాదయ్య వెలుగు జలేందర్, కమతం శ్రీనివాస్ రెడ్డి, ఇటికాల శేషయ్య, జాల నర్సింహ్మా, పోలేపల్లి నర్సింహ్మా,పగిళ్ల రాజశేఖర్, వద్దిరెడ్డి నర్సింహ్మారెడ్డి, వెలుగు సత్యనారాయణ, పోలేపల్లి రవి, మల్లోజు సంతోష్ చారి, బైరు మధు,తదితరులు పాల్గొన్నారు.



### ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట పట్టణ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**సూర్యాపేట (జనంసాక్షి):**

ఈనెల 23న ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట పట్టణ ఎన్నికలకు నామి నేషన్లను స్వీకరించ నున్నట్లు ఆర్యవైశ్య పట్టణ అధ్యక్ష ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు కర్నాటి కిషన్,బండారు రాజా, చల్లా లక్ష్మీకాంత్, బొమ్మిడి లక్ష్మినారాయణ, కక్కిరేణి శ్రీనివాస్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు నియమించిన ఎన్నికల కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 23న సోమవారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. 24న మంగళవారం ఉదయం 8.30 నుండి 10.30 వరకు నామినేషన్ల పరిశీలన, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందన్నారు. ఈ నెల 29న ఆదివారం ఉదయం 8 గంటల నుండి 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### పుష్కర ఘాటు వద్ద పరిశుభ్రత-పచ్చదనం



**కనగల్లు, మార్చి 20 (జనంసాక్షి)**

ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఉన్న కృష్ణ పుష్కర ఘాటు వద్ద ఆలయ సిబ్బంది పరిశుభ్రత పచ్చదనం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోనేరు సమీపంలోని పిచ్చి మొక్కల తొల గింపు, చెతా చెదారం ఏరివేత, కోనేరు మధ్య లో ఉన్న మురికి నీరు, నాచును వెరీ బైటికి తోడివేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహ అధికారి అంబటి నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జై చంద్రయ్య, కేతపేందర్ రెడ్డి, నాగరాజు,రాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### గాయపడిన వ్యక్తికి మేడ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం

**హాలియా, మార్చి 21 జనంసాక్షి:**



అనుముల మండలం కొరివేని గూడెం గ్రామానికి చెందిన శీతా రాములు ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గ్రానైట్ రాళ్లతో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తుండగా దారి మధ్యలో ట్రాక్టర్ ఒరిగి కిందపడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆయన కాలు విరగడంతో హైదరాబాదులోని హయత్నగర్ ప్రాంతంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మేడ కృష్ణారెడ్డి ఆసుపత్రికి వెళ్లి గాయపడిన శీతా రాములును పరామర్శించారు. అనంతరం ఆయన భార్య శీతా వెంకటమ్మకు యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

**హాలియా, మార్చి 21 జనంసాక్షి:**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా మసీదులో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి పర్వదిన ఆనందాన్ని పంచుకొని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## నూతన నియామకం

**సూర్యాపేట (జనంసాక్షి):**



అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్షులుగా యామా సంతోష్ నియమి తులయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆ సంఘ ?జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, రాష్ట్ర అధ్యక్షులు సిమా నరేందర్, జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ సమక్షంలో ఈ నియామకం జరగడం చాలా సంతోషకరమని అన్నారు. నూతన బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వర్తిస్తూ సంఘ ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

భువనగిరిలో ఘనంగా రంజాన్ వేడుకలు

ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు

భూదాన్ పోచంపల్లి, మార్చి 21 (జనం సాక్షి): పట్టణ కేంద్రంలో శనివారం ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు నిర్వహించి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ ఖాసీఫ్, మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, మహమ్మద్ షరీఫ్, సయ్యద్ సాధక్, మహమ్మద్ అరీ పుల్లా, మహమ్మద్ జహంగీర్, ఉమర్, సయ్యద్ అజ్జు, సయ్యద్ ఏజాస్, సయ్యద్ అబ్బాస్, అన్వర్, అబ్దుల్ రహీం, నదీమ్, జమీల్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, మోహిన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

### మడుగులపల్లి ఫోరం పీఠం ఎవరికి?

పదవిని ఏదో గొప్పగా భావించి, అధికార దర్పం ప్రదర్శించే వారికి కాకుండా, ఒక బాధ్యతగా స్వీకరించి పనిచేసే వారికే ఈసారి అవకాశం ఇవ్వాలని గట్టిగా పట్టుబడుతున్నారు. మేము ఓటు వేసేది మా సమస్యలు తీర్చడానికి, మాకు అండగా ఉండటానికి అంతే తప్ప ఏ రాజకీయ నేత ఆధిపత్యానికో, లేదా పరాయి నియోజకవర్గాల అడుగులకు మడుగులు ఒత్తడానికో కాదు అని కొందరు సర్పంచులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

**త్రిముఖ పోటీలో ట్విస్ట్ తప్పదా?**

మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల నుంచి అభ్యర్థులు రేసులో ఉన్నప్పటికీ,స్థానికత సామాజిక వర్గం అనేవి ఈ ఎన్నికల్లో అత్యంత కీలకం కానున్నాయి. అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన ఒక బీసీ బిడ్డకు, అది కూడా నిరంతరం మండల కేంద్రంలోనే ఉండేవారికి అవకాశం ఇస్తేనే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుందని సర్పంచులు భావిస్తున్నారు. ఈ త్రిముఖ వ్యూహాల మధ్య, ఆధిపత్య శక్తులను ఎదిరించి గెలుపు గుర్రం ఎవరవుతారో అన్నది ఇప్పుడు మండలంలో ప్రకంపనలు సృష్టిస్తోంది.



### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, మార్చి 21 (జనంసాక్షి):**

రామన్నపేట మండలంలోని ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్ కె చాంద నివాసం వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులందరికీ ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న, కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి నరసింహ, బాలగోని నరసింహ, ఆవుల నరేందర్, ఎండి అజాజ్ ఖాన్, మంటి లింగస్వామి, ఆవుల శ్రీధర్, రాస వెంకటేశ్వర్లు, బొలుగుల కృష్ణ, జాల అమరేందర్ రెడ్డి, నల్ల సైదులు, ఎండి మోసబ్, బాసాని రాజు, ఎండి ఆరిఫ్, లింగస్వామి, పావిరాల నరసింహ, రైమహన్, భరత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా రంజాన్ వేడుకలను జరుపుకున్న ముస్లిం సోదరులు

**నూతనకల్ మార్చి21(జనం సాక్షి)**

మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు శనివారం లింగంపల్లి గ్రామంలో ముస్లిం సోదరులందరూ సోదరా భావంతో ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు గతంలో నిర్మించిన మసీదు పాత పడడంతో సరైన వసతులు లేకపోవడంతో మజీద్ ఇమామ్ సాబ్ జానీమియా, మజీద్ సదర్ సాబ్ షేక్ ఖాసీం ఆధ్వర్యంలో గ్రామ ముస్లింలు కొంతమంది మత పెద్దలను కలిసి నిధులు సమకూర్చుకొని మజీద్ కు సంబంధించిన హుజూఖానా, ప్రహరి గోడ నిర్మించి అభివృద్ధి చేసుకొని మజీద్ లో నేడు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు మజీద్ లో ప్రార్థనలు చేసి ఆనంద వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ సాబ్ జానీ మియా, మజీద్ సదర్ సాబ్ షేక్ ఖాసీం,షేక్ సైదులు, షేక్ మౌలానా, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.